01ATP28_01ATP28.qxd 28-02-2026 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 01 మార్చి 2026 పేజీలు : 04

సరస్వతి నిలయం కొడిగెనహళ్లిలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తా

- త్వరలో రూ.40 కోట్లతో పరిగిలో రోడ్ల అభివృద్ధి పనులు
- రూ.1.80 కోట్లతో బీసీ విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన
- అభివృద్ధిపై వైసిపి నాయకులకు మంత్రి సవాల్

భూమి పూజలో పాల్గొన్న మంత్రి సవిత

పరిగి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పిన జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహిగా నిలిచారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి సవిత తీవ్రంగా విమర్శించారు. పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలోని కోడిగినహళ్లి వద్ద రూ.1 కోటి 80 లక్షల నిధులతో నిర్మించనున్న బీసీ విద్యార్థుల వసతి గృహానికి ఆర్డీవో ఆనందరావు, జిల్లా బీసీ అధికారులతో కలిసి మంత్రి సవిత శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గించడం, పథకాలు నిలిపివేయడం వంటి చర్యల వల్ల బీసీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు.కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. బీసీల సంక్షేమం కోసం పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న మరమ్మతులు కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. బీసీ విద్యార్థుల కోసం త్వరలో మరో 10 గురుకులాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు.. రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం గత ఎన్నికల్లో పరిగి మండల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని గుర్తుచేస్తూ, త్వరలోనే రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని మంత్రి తెలిపారు.మధుగిరి నుంచి చెర్లోపల్లి వరకు - రూ.82 లక్షలు, మధుగిరి నుంచి మోదా పంచాయతీ వరకు - రూ.56 లక్షలు,కేపీ రోడ్డు నుంచి కాలువపల్లి వరకు - రూ.42 లక్షలు,పరిగి నుంచి హిందూపూర్ రోడ్ (వయా స్టేట్ బోర్డర్) వరకు - రూ.4.11 కోట్లు,ఊటుకూరు నుండి ప్రైదేటి (వయాఎర్రగుంట, తిరుమల దేవరపల్లి) - రూ.2.10 కోట్లు,పరిగి నుంచి శిరేకొలం రోడ్ వరకు రూ.3 కోట్లు హిందూపురం రోడ్ , ఊటుకూరు) వరకు - రూ.3.84 కోట్లు, ఆనందపురం నుంచి సంగమేశ్వరం వరకు 3.2 కోట్లు,పరిగి నుంచి శ్రీరంగరాజు పల్లి 3.20 కోట్లు ఈ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు. అభివృద్ధిపై వైసీపీ నాయకులకు మంత్రి సవాల్ .కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో జరిగిన అభివృద్ధిని, గత ఐదేళ్ల వైసీపీ పాలనతో పోల్చి రాష్ట్రవ్యాప్తంగా చర్చకు సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. దమ్ముంటే పెనుకొండలో అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి వలస పక్షుల్లా వచ్చి అధికారం దక్కిన తరువాత అభివృద్ధి చేయకుండా దోచుకోవడమే లక్ష్యంగా పనిచేశారని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్ ,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు గంగాధర్ , లీలావతి,తాసిల్దార్ హసీనా సుల్తాన,ఎంపీడీవో రెడ్డప్ప, ఈ ఈ రమణారెడ్డి,డిఈ నౌ షాద్, ఎంఈఓ లక్ష్మీదేవి, ఎంఈఓ2 శేషాచలం, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ ప్రత్యూష,సెక్రటరీ అరుణ ,లైవ్ స్టాక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశులు,జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమయ్య, జడ్పిటిసి శ్రీరాములు,పరిగి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, మారుతి, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ స్వామి (సోమప్ప),టిడిపి నాయకులు ప్రవీణ్ రెడ్డి, బీచిగానిపల్లి సర్పంచ్ బాలాజీ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకర్ ,జనసేన జిల్లా కార్యదర్శి శివ, బిజెపి నాయకులు బంగారు చంద్ర, కాంట్రాక్టర్లు రాచయ్య, శ్రీనివాసరెడ్డి,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

సర్వేశ్వరా..ఇంటి గుట్టు రట్టేనా..!

- విద్య, ఉద్యోగ, స్థిరాస్తి వివరాల సేకరణ
- వినియోగించే వస్తువుల గురించీ ఆరా
- అడిగిన వివరాలు చెప్పాల్సిందేనంటూ ఒత్తిడి
- యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై ప్రజల్లో ఆందోళన

వివరాలు సేకరిస్తున్న సచివాలయ సిబ్బంది దృశ్యం

రొళ్ల ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)

ప్రజల వ్యక్తిగత వివరాల సేకరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.ఇందుకోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విస్తృతంగా చేపడుతోంది. ఈ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది.అందులో భాగంగా రొళ్ల మండల వ్యాప్తంగా ఈ సర్వే జోరందుకుంది.ఈ సర్వేలో పొందుపరిచిన వివరాలను చెప్పేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదన్న వాదన వినిపిస్తోంది.విద్య, ఉద్యోగ, స్థిరాస్తి,వాహన వివరాలతో పాటు ఇంట్లో ఉపయోగించే వస్తువుల వివరాలను సైతం అడుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.తమ వ్యక్తి గత,ఆస్తి వివరాలు ఎందుకు చెప్పాలంటూ సర్వేకు వెళ్లిన సచివాలయ ఉద్యోగులను చాలా మంది నిలదీస్తున్నారు. మా నుంచి సేకరిస్తున్న వ్యక్తిగత వివరాలు భద్రమేనా? అంటూ మదనప దుతున్నారు.చంద్రబాబు ప్రభుత్వం ప్రజల వ్యక్తిగత వివరాలను సేకరించడంపై దృష్టి సారించడం వెనుక ఏదో మతలబు ఉందంటూ లోలోపలే మదన పడుతున్నారు.కుటుంబ వివరాల సేకరణ యూనిఫైడ్ డ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్) ద్వారా ప్రభుత్వం కుటుంబ వ్యక్తిగత వివరాలను క్షుణ్ణంగా సేకరిస్తోంది. కుటుంబంలో ఎంతమంది సభ్యులుంటే అంత మందికి సంబంధించిన పూర్తి వివరాలను సర్వే యాప్లో నమోదు చేస్తు న్నారు.ఒక్కో సభ్యుడు వివరాలు నమోదు చేయ డానికి ఒక్కో ఓటీపీ సర్వే సిబ్బందికి ఇస్తే గాని యాప్లో వివరాలు నమోదు కావడం లేదు.ప్రతి ఒక్కరికి సంబంధించిన విద్య కోర్సులతో సహ ఉద్యోగ వివరాలు,ఉద్యోగం చేస్తుంటే ఎలాంటి ఉద్యోగం,ప్రభుత్వ ఉద్యోగమా లేదా ప్రైవేట్ ఉద్యోగమా తదితర సమాచారం.స్థిరాస్తి వివ రాలు,ద్విచక్ర,కార్లు వినియోగ వివరాలు,ఇంట్లో ఫ్యాన్ ఉందా, ఏసీ ఉందా?,ఫ్రిడ్జ్ వంటి ఇంట్లో వినియోగించే వస్తువుల వివరాలను సైతం చెప్పాల్సిన పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చిం ది.ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా వ్యక్తిగత పూర్తి వివ రాలు సేకరించడంపై ప్రజల్లో అయోమయం నెలకొంది.సిబ్బందికి సవాలుగా సర్వే.. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సచివాలయ ఉద్యో గులకు శాపంగా మారింది.సర్వే చేసేందుకు రోజువారి లక్ష్యాలు విధించడంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ప్రజల నుంచి సరైన స్పందన లేకపోవడంతో మళ్లీ మళ్లీ అదే ఇంటికి తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఒక ఇంటి దగ్గర సర్వే చేయాలంటే కనీసం 30 నుంచి 45 నిమి షాలకు పైగా సమయం పడుతోంది. దీంతో పాటు సర్వర్ డౌన్ సమస్య వేధిస్తుంది.ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఇంటి సర్వే గంటకు పైగా సమయం పడుతోంది.ప్రజలు సర్వేపై అయిష్టత వ్యక్తం చేస్తుండడంతో సచివాలయ ఉద్యోగులు వారిని ఒప్పించేందుకు నానా తంటాలు పడుతున్నారు. ఈ క్రమంలో సర్వేకు సమయం తీసుకుంటోంది.ఉన్నతాధికారులు మాత్రం సర్వే సిబ్బందిని వేధించి వీధుల్లోకి తరుముతున్నారు.ఒక్కో సిబ్బంది రోజుకు పది ఇళ్లు సర్వే చేయాలని ఆదేశించగా అధికారులు మాత్రం 20కి తగ్గకుండా చేయాల్సిందే. అంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఈ పని భారం సచివా లయాల్లో అరాకొరాగా ఉన్న సిబ్బందికి రెట్టిం పు అయ్యింది.

లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

- అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.

అనంతపురం రూరల్ , ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగాలబ్ధిదారులతో పెన్షన్ వల్ల ఉపయోగం ఉందా, ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనాసమస్యలుఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలాఒకటవతేదీనలబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడంజరుగుతోందని, మార్చి నెల ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 28వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్నిచర్యలుతీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలుసమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందులో జూటూరు పెద్దక్క అనే దయాలసిన్ల లబ్ధిదారు రాలికిపెన్షన్, కింద 10వేల రూపాయలను, బండి రోగప్ప అని లబ్ధిదారుడికి వృద్ధాప్య పెన్షన్ 4,000, బండి లక్ష్మీదేవి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4 వేల రూపాయలను,పి.సింహకు వికలాంగుల పెన్షన్ 6,000రూపాయలు, జూటూరు కొండమ్మకి వితంతు పెన్షన్ 4 వేల రూపాయలను, కుమ్మర బాలాంజనేయులు అనే లబ్ధిదారుడికి వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాపెన్షన్అందజేయడం పట్ల లబ్ధిదారులు రాష్ట్రముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ యూనిఫైడ్, ఫ్యామిలీ సర్వేని పరిశీలించారు. ఈకార్యక్రమంలోతహసీల్దార్,మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట నాయుడు, శ్రీధర్ రావు, గ్రామ సర్పంచ్ సావిత్రి, ఎంపీటీసీ నాగలక్ష్మమ్మ, ఆర్ఐ సందీప్, మండల సర్వేయర్ రఘు, పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా ఖాద్రీశుని కళ్యాణం

- స్వామివారి కళ్యాణోత్సవానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సవిత

ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి సవిత

స్వామివారి సేవలో స్థానిక ఎమ్మెల్యే కందికుంట దంపతులు

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. ఇలపై వెలసిన మహావిష్ణువు ప్రతిరూపం ఖాద్రి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27న అంకురార్పణతో ప్రారంభమై 15 రోజులపాటు వైభవంగా సాగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన స్వామివారి కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు వసంత వల్లభుడికి మంత్రితో సంకల్పం చేయించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అంతకు ముందు ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి సవితకు వేద పండితులు ఆలయ అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతంపలికారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, అనంతపురం టిడిపి పట్టణ అధ్యక్షులు నాగరాజు, ఆర్డిఓ వివిఎస్ శర్మ, ఆలయ ఈఓ వెండి దండు శ్రీనివాసరెడ్డి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వామివారి సేవలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

పేలుడు ఘటనలో కార్మికులు మృతి చెందడం అత్యంత హృదయవిదారకం

మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

మడకశిర టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా వేట్లపాళ్యం బాణాసంచా కేంద్రంలో భారీ పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందని సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి పేర్కొన్నారు . మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామం తన స్వగృహంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ : కాకినాడ జిల్లా వేట్లపాళ్యం బాణాసంచా కేంద్రంలో భారీ పేలుడు ఘటనలో కార్మికులు మృతి చెందడం అత్యంత హృదయవిదారకం అని రఘువీరా రెడ్డి తెలిపారు. ఈ పేలుడు ఘటనలో 20 మంది చనిపోయినట్లు తెలిపారు. మృతుల్లో ఎక్కువమంది మహిళ కార్మికులు ఉన్నట్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మరణించిన కార్మికుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని రఘువీరా రెడ్డి ప్రార్థించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే భారీ పరిహారం ప్రకటించి అండగా నిలవాలని కోరారు. పెలుడు ఘటన లో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాధిత కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేశారు.ప్రమాద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకూడదని వెల్లడించారు. ఈ సంఘటనపై ప్రభుత్వం పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

వెబ్ ఎక్స్ మీటింగ్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో పని దినాల సంఖ్యను గణనీయంగా పెంచాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా అధికారులతో నిర్వహించిన వెబెక్స్ మీటింగ్‌లో ఆయన పలు కీలక సూచనలు చేశారు. సోమవారం నుండి జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ ఒక లక్ష పని దినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. గ్రామ పంచాయతీలు, ఆవాస ప్రాంతాల్లో కూలీలను సమీకరించి, నిర్దేశించిన టార్గెట్‌ను ప్రతి మండలం చేరుకోవాలి.విధుల్లో నిర్లక్ష్యం వహించి, ప్రగతి సాధించని అధికారులపై శాఖ పరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గత ఏడాది 19,508 కుటుంబాలు 100 రోజుల పని పూర్తి చేసుకోగా, ఈ ఏడాది ఆ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసి, ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ ఎస్.ఈతో సమీక్ష నిర్వహించి, ఖివర్క్ క్లోజర్‌ఖి ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.గత ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను ఈ సంవత్సరం తప్పనిసరిగా అధిగమించాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ , క్షేత్రస్థాయిలో ఉన్న పురోగతిని పర్యవేక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ విజయ ప్రసాద్, ఎస్ఈ మురళి, ఏపీడీలు, అన్ని మండలాల ఎంపీడీఓలు మరియు ఏపీవోలు పాల్గొన్నారు.

పీవీకే ఐటీలో వికసిత భారత్ లక్ష్యానికి ప్రేరణగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఫిజిక్స్ ప్రొఫెసర్ శైలజ, ప్రొఫెసర్ శైలజను సన్మానిస్తున్న శ్రీ బాలాజీ విద్యాసంస్థల మేనేజ్మెంట్ ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తదితరులు

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో " ఉమెన్ ఇన్ సైన్స్ : కాటలైసింగ్ వికసిత్ భారత్ " అనే అంశంతో జాతీయ విజ్ఞాన దినోత్సవం-2026ను నిర్వహించారు. మహిళలు విజ్ఞాన రంగంలో పోషిస్తున్న కీలక పాత్రను గుర్తుచేస్తూ, వికసిత భారత్ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎం), అనంతపురం ఫిజిక్స్ ప్రొఫెసర్ డా.డి.సైలజ హాజరయ్యారు. మేనేజ్‌మెంట్ ప్రతినిధి కె. శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.దీప్తి జోర్దాన, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిఇ డా.కె.మనోహర్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా.టి.లక్ష్మినరసప్ప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్ ప్రజెంటేషన్‌లో విద్యార్థులు వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ సృజనాత్మకతను ప్రదర్శించారు. ముఖ్య అతిథి, కళాశాల యాజమాన్యం విద్యార్థులు, అధ్యాపకుల కృషిని అభినందించారు. విభాగం శాస్త్రీయ చైతన్యం, సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడంలో తీసుకుంటున్న ముందడుగు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిఫలించింది. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారం వచ్చిందంటే టెన్షన్...!

- హాస్టల్ విద్యార్థులకు ఉదయం టిఫిన్ పూరీ
- ఒక్కొక్క విద్యార్థికి మూడు పూరీలు పెట్టాలని నిబంధన
- తెల్లవారి జాము నుండి పూరీలు తిక్కాల్సిన పరిస్థితి
- వందమంది విద్యార్థులకు పైగా ఉన్నప్పటికీ ముగ్గురే వర్కర్లు
- అలాంటి చోట్ల వార్డెన్లు కూడా పూరీలు తిక్కుతున్న వైనం
- మెనూలో పూరీ తొలగించాలని కోరిన వార్డెన్ల సంఘం నాయకులు
- పట్టించుకోని సంక్షేమ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఓ హాస్టల్లో పూరీలు వేయిస్తున్న వర్కర్ (ఫైల్)

ఆదివారం వచ్చిందంటే చాలు వార్డెన్లు, వర్కర్లు టెన్షన్ పడుతున్నారు. హాస్టల్ విద్యార్థులకు ఆదివారం ఉదయం టిఫిన్ పూరీ పెట్టాలనే నిబంధన ఉంది. అయితే వందమంది విద్యార్థులకు పైగా ఎక్కువ ఉన్న హాస్టల్స్ లో కూడా ముగ్గురే వర్కర్లు ఉండడంతో ఒక్కొక్క విద్యార్థికి మూడు పూరీలు పెట్టడానికి తెల్లవారుజామునే నుండే సిద్ధపడుతున్నారు. వర్కర్లు పడుతున్న ఇబ్బందులు చూడలేక పలువురు వార్డెన్లు కూడా వర్కర్లకు సహాయం చేస్తున్నారు. కొందరు అయితే రెడీ మేంట్ పూరీలను కొనుగోలు చేసి హాస్టల్స్ లో నూనెలో వేయించి విద్యా ర్థులకు పెడుతున్నారు. మెనూలో పూరీ తొలగించాలని హాస్టల్స్ వార్డెన్ల సంఘాల నాయకులు ఉన్నతాధికారులను కోరినప్పటికీ స్పందించ లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ 50, ఎస్టి 5, బిసి 56 హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో మూడో తరగతి నుండి డిగ్రీ ఆపై ఉన్నత చదువులు వేలాది మంది విద్యా ర్థులు అక్కడ వసతి పొందుతూ చదువుతున్నారు. అయితే గత ప్రభుత్వం హాస్టల్ విద్యా ర్థులకు మెనూ తయారు చేసి అమలు చేస్తున్నారు. అందులో ఆదివారం ఉదయం టిఫిన్ పూరీ పెట్టాలని నిబంధన ఉంది. అలా ఒక్కొక్క విద్యార్థికి మూడు పూరీలు పెట్టాలని నిబంధన పెట్టడంతో వార్డెన్లతో పాటు వర్కర్లు కూడా ఆదివారం వచ్చిందంటే చాలు టెన్షన్ పడుతున్నారు. ఎక్కువ శాతం హాస్టల్స్‌లో వందమందికి పైగా విద్యార్థులు ఉన్నారు. మరి కొన్ని హాస్టల్స్ లో అయితే దాదాపు వంద నుండి నాలుగు వందల మంది విద్యార్థులు కూడా ఉన్నారు. దాదాపు రెండు నెలల క్రితం వరకు చాలా హాస్టల్ ఒకరి ద్దరూ వర్కర్లు మాత్రమే ఉండేవారు. తాజాగా వర్కర్ల నియామకాలు జరి గాయి. దీంతో వార్డెన్లు, వర్కర్లు ఆదివారం వచ్చిందంటే టెన్షన్ పడు తున్నారు. ఒక్కొక్క విద్యార్థికి మూడు పూరీలు చొప్పున తిక్కి, నూనెలో వేయించి పెట్టాల్సి ఉంది. ఉదాహరణకు ఒక హాస్టల్లో వందమంది విద్యా ర్థులకు ఒక్కొక్కరికి మూడు పూరీలు చొప్పున మూడు వందల పూరీలు తిక్కి నూనెలో వేయించడానికి దాదాపు మిగతా 4లో...

యలగలవంక ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

బెలుగుప్ప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓలు

సర్‌సీవీ రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటారు. ఈ సందర్భంగా యలగలవంక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రఘురామ్, సైన్స్ ఉపాధ్యాయులు సూరిబాబు, వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బెళుగుప్ప మండల విద్యాశాఖాధికారులు గోవింద రాజులు, హరికృష్ణ, గుండ్లపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం.ఎర్రిస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమాజంలో మన దైనందిన కార్యకలాపాలలో సైన్స్ నిత్యమూ కలిసి ఉంటుందని, విద్యార్థులు సివి.రామన్, న్యూటన్, కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని, తద్వారా దేశానికి మంచిపేరు తీసుకురాగలం అనా న్నరు. పాఠశాలలోని విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్ట్‌లు, నమూనాలు పరిశీలించి, విద్యార్థులను అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అశోక్, గ్రామపెద్దలు సుదర్శన్ రెడ్డి, నారాయణ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామ్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రజని, వనజ, చిత్తప్ప, శంకర్‌నారాయణ రెడ్డి, వెంకటేష్‌నాయక్, గుండ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌చౌదరి, షాజహాన్, శంకర్‌రెడ్డి, శ్యామ్‌బాబు, ఏంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ హక్కులను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తాసిల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న తాసిల్దార్

బ్రహ్మసమ్ముద్ర మండల పరిధిలోని పడమటి కోడిపల్లి గ్రామమునందు యస్ సి కాలనీ యండలిఆర్ డి టి పాఠశాల యందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో పౌరహక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది ఈ సం దర్భంగా తహసీల్దార్ సుమతి గ్రామప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తు గ్రామమునందు ప్రజలంతా కుల మత తా రతమ్యాలు లేక ఒక్కటిగా జీవించాలని అంటరాని తనము నే రమని ప్రజ్నలతా కక్షలు కా ర్పణ్యాలు లేకుండా సోదర బావంతో మెలగాలని. బాల్య వివాహం చట్టారీత్య నేరమని బాల్యవివాహాలు చేసిన. చేయించిన ఇరువురు శిక్షా ర్హులని తెలియ చేసారు గ్రామము న్నందు సమస్యలు ఏ మయినా ఉన్నచో నాయొక్క దృష్టికి తెలియ చేయాలని తెలిపారు. ఈసందర్బగా కాలని వాసులు కాలనీ యందు రోడ్లు. డ్రైనేజీలు కల్పించాలని కోరారు. పారిశుద్యం కొరకు ప్రతియింటి దగ్గర సోప్ పిట్లునిర్మించుకోవాలని సుచించారు కార్యక్రమం లో తహసీల్దార్ సుమతి. ఆర్ ఐ నాగిరెడ్డి. సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసులు.ఐ సి డియస్ సూపర్ వైసర్ రామాంజనమ్మ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు కొన్ని వార్డులకేనా...?

నిధులు కేటాయింపులో వివక్ష ఎందుకు

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం

రాయదుర్గం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వాయిదా పద్ధతిలో చెల్లించాల్సిన మూడు కోట్ల నిధులు కొన్ని వార్డులోనే అభివృద్ధి పనులు చేపట్టడం ఏంటని మున్సిపల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ శిల్ప అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మెజార్టీస్ కౌన్సిలర్లు అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు మున్సిపల్ చైర్ పర్సన్ పోరాల శిల్ప కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు అభివృద్ధి నిధుల పై ఉన్న ఐదవ అంశాన్ని కౌన్సిలర్ పోరాల్ల గోవిందరాజులు డిసెట్ నోటీసు ఇచ్చారు అజెండాలోనే మిగతా అంశాలపై చర్చించి కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా అజెండా ఎలా తయారు చేస్తారని నిధులు ఎలా కేటాయిస్తారని గోవిందరాజులు మండిపడ్డారు కమిషనర్ సమాధానం ఇస్ మీదికి తెలిపే చేశాము మీరు కూడా సంతకాలు పెట్టారని సమాధానం చెప్పారు.

సీపీఐ మండల శాఖా కార్యదర్శిగా చలవాది ప్రభాకర్ ఎంపిక

శెట్టూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సీపీఐ కార్యదర్శిగా ఎంపికైన చలవాది ప్రభాకర్

మండల భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)మండల కార్యదర్శిగా చలవాది ప్రభాకర్ ను సభ్యుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని సీపీఐ పార్టీ మాజీ అధ్యక్షుడు వై.జయరాములు కామ్రేడ్ ఉప్పర సీనప్ప ఇంటిదగ్గర శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాలూకాకార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ సీపీఐ పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా శాఖా కార్యదర్శి నిర్ణయాలు తీసుకొంటూ పార్టీని ముందుండి నడిపించాలన్నారు.గతంలో సీపీఐ పార్టీకి శాఖకార్యదర్శిగా చలవాది ప్రభాకర్ తండ్రి హనుమప్ప కూడా సీపీఐ పార్టీకి ఎనలేని సేవలు చేశారు.అలాగే నీ భాధ్యత కూడా ఉండాలని సభ్యులు కోరారు.అనంతరం సీపీఐ శాఖా కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ... పార్టీ నియమ నిబంధనలుకు అనుగుణంగా నడుచుకుంటానని, పార్టీని మండలంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, వాళ్ళ సమస్యలను కూడా అందుబాటులో ఉండి, పార్టీనీ ముందుండి నడిపిస్తానని,మా నాన్న పేరును,నిలబెడతానని సీపీఐ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానన్నారు.ఈకార్యక్రమంలో క్రిస్టప్ప, కోడిపల్లి నరసింహులు,చెట్ల జయరాములు, ఉప్పర సీనప్ప,చెన్నమల్లి,వన్ను రప్ప,అంజినప్ప, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

కంబదూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు

కంబదూరు మండలం వెంకటంపల్లి గ్రామంలో శనివారం వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. కుల, మత , వర్ణ భేదం రూపుమపాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంజీవరెడ్డి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పౌర హక్కుల తెలుసుకోవాలి

గుమ్మఘట్ట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలం పరిధిలోని గోనబావి గ్రామం నందు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు మండల డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి జయరాములు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వో వీరేష్ స్థానిక గోనభావి గ్రామఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు పౌరుల హక్కులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల వినియోగించవలసిందిగా ప్రతి ఒక్కరికి తెలియజేశారు మరియు బాల్య వివాహాల నిషేధం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

పట్టు రైతుల సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే బాలకృష్ణ, ఎమ్మెస్ రాజులకు కృతజ్ఞతలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టు రైతు సంఘం నాయకులు

హిందూపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని పట్టు రైతుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం హిందూపురం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులసమావేశం నిర్వహించారు ఈ సందర్భం గా పట్టు రైతు సంఘం నాయకులు సోము కుమార్, వెంకటరామిరెడ్డి, సిద్ధారెడ్డి, నవీన్ కుమార్, తదితరులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అసెంబ్లీలో పట్టు రైతుల సమస్యలపై గళం విప్పడం హర్షించదగ్గ విషయమని కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పట్టు గుళ్ళ కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో గతంలో పట్టు రైతులు వినతిపత్రం అందించారు దీనికి స్పందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ ఇటీవల పర్యటనలో పట్టు గుళ్ళ కేంద్రానికి భూమి పూజ చేశారు. ఎన్నో ఏళ్లనాటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పరిష్కారం చూపడం శుభ పరిణామం అని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విరాళం అందజేస్తున్న ఎన్,టి అశోక్ కుమార్

హిందూపురం మున్సిపాలిటీ నాలుగవ వార్డులోని క్యాన్సర్ బాధ్యతరాలికి ఫోర్త్ వార్డ్ హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు, నాలుగవ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్టీ అశోక్ కుమార్ మిత్ర బృందం శనివారం పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా ఇటీవల వార్డులోని ఓ ఇంటిలోనికి వానరం ప్రవేశించి చిన్నారిపై గాయపరచగా చిన్నారి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం వారికి కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

రాయదుర్గం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆప్‌పార్టీ జిల్లా కన్వీనర్ బివెంకటరమణ బాబు పిలుపునిచ్చారు శనివారం రాయదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో ప్రతి ఒక్క యువత భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు సామాజిక స్పృహ కలిగిన యువత వలనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ నుండి పోటీకి సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు స్థానిక సమస్యలు ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి అవినీతి లేని పరిపాలన అందించే విధంగా ప్రజల తరఫున పోరాటాలు చేయాలని తెలిపారు. కేంద్రానికి కోర్టు తీర్పు ఒక దెబ్బ కేంద్ర సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను వేటాడుతున్న బిజెపి ప్రభుత్వానికి మద్యం కేసులో కోర్టు తీర్పు ఒక దెబ్బ ని అన్నారు కేజ్రీవాల్ అవినీతి పరుడుగా చిత్రీ కరించాలని దురుద్దేశంతో ఈ కేసును రూపొందించారని ఆప్ ముఖ్య లక్షణం అవినీతి వ్యతిరేకమని అన్నారు ఈ కార్యక్రమంలో గుంటకల్ నియోజవర్గ కన్వీనర్ మహమ్మద్ గౌస్ స్థానిక నాయకులు కృష్ణారెడ్డి ఎస్కే అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు

పెడపల్లిలో వివాహిత అనుమానస్పద మృతి

భర్త వేధింపులే కారణమంటూ బంధువుల ఫిర్యాదు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సంఘటన స్థలంలో మృతురాలు చంద్రకళ

పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో చంద్రకళ 22 అను వివాహిత శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈమె మృతి అనుమానస్పదంగా ఉందని అదనపు కట్నం కోసం భర్తే హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించాడని మృతురాలి బంధువులు ఆరోపించారు. మృతురాలి బంధువులు పుట్టపర్తి రూరల్ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు పెడపల్లి గ్రామంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న జగదీష్ కు గత నాలుగు సంవత్సరాల క్రితం గౌరమ్మ కుమార్తె చంద్రకళ ను ఇచ్చి వివాహం చేశామని, వారికి వర్షిత , మోక్షిత్ అను ఇద్దరు పిల్లలు ఉన్నారని శుక్రవారం రాత్రి 11:30 సమయంలో జగదీష్ కు అన్న ఈయన వీరేంద్ర్ చంద్రకళ తన స్వాంత

మృతురాలింటి వద్ద పెద్ద సంఖ్యలో గుమికూడిన జనం

ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తమకు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో వెంటనే పెడపల్లి గ్రామానికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందిందని మృతురాలు కుటుంబీకులు వాపోయారు. గత ఆరు సంవత్సరాల క్రితం జగదీష్ మొదటి భార్య ఉమాదేవి భర్త పెట్టే చిత్రహింసలు భరించలేక ఇదేవిధంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆమె మృతికి కూడా భర్తే కారణమని, మా కుమార్తె చావుకి కూడా ఇతనే కారణమై ఉంటాడని వారు బోరున విలపించారు. ఇదే విషయాన్ని పుట్టపర్తి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశామని ఈ మృతిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని, ఇది వాస్తవంగా హత్యేనని వారు ఆవేదం వ్యక్తం చేశారు. జగదీష్ తన కుమార్తెను ప్రతిరోజు తాగి వచ్చి వేధించేవాడని అదనపు కట్నం క్రింద డబ్బులు తీసుకురమ్మని వేధిస్తున్నాడని మాతో చెప్పినప్పటికీ మేము మా కూతురికి సర్ది చెప్పామన్నారు. చంద్రకళ మృతి చెందిన విషయం గ్రామమంతా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో మృతురాలి ఇంటి వద్దకు మహిళలు ,వారి బంధువులు చేరుకుని, మృతురాలి భర్త జగదీష్ ను చితకబాదారు. వారి బారి నుండి జగదీష్ ను రక్షించడం పోలీసులకు కష్టతరమైంది. అనంతరం అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.జగదీష్ తరచూ మద్యం సేవించి తన కుమార్తెను వేధించేవాడని ఇదే తరుణంలో శుక్రవారం రాత్రి గొడవపడ్డారని ఇదే విషయాన్ని స్థానికులు మాకు సమాచారం ఇచ్చారని మృతురాలు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తమై పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు పుట్టపర్తి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలు తనే ఆత్మహత్య, చేసుకుందా లేక హత్య చేయబడిందా అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది.

సబ్ జైలు తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి...!

ధర్మవరం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

సబ్ జైలులో ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

ధర్మవరంలోని సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఖైదీల గదులను పరిశీలించి జైలులో అందుతున్న సౌకర్యాల గురించి ఆరాతీశారు.ఎవరికైన న్యాయవాదులులేకపోతేఉచితంగా న్యాయవాదిని ఏర్పాటుచేస్తామని జడ్జీతెలిపారు.ఈకార్యక్రమంలో న్యాయవాది ప్రసాద్,నరసింహమూర్తి,షామీర్బాషాకోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్పో.

కళ్యాణ దుర్గం టౌన్, ఫిబ్రవరి 28 , ప్రభాత వార్త

విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను సీఐ హరినాథ్

అనంతపురం జోన్ ఏజి యం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సైన్స్ ఎక్స్పో ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం అర్బన్ సీఐ హరినాథ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ మాట్లాడుతూ సర్. సి.వి రామన్1928 కాంతి పరిక్షేపణం పై సంచలన రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసిన భారతీయ భౌతిక శాస్త్రవేత్త అని అన్నారు.ఈ ఆవిష్కరణకు 1930 లో నోబెల్ బహుమతి పొంది, సైన్స్ లో ఈ పురస్కారం పొందిన మొదటి ఆసియా వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు.తదనంతరం విద్యార్థులు తమ యొక్క ప్రతిభ ద్వారా చేసిన సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శన నమూనాల గురించి చక్కగా వివరించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని నమూనాలను పరిశీలించి విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఈ చైతన్య యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ డీన్ తిప్పారెడ్డి , ప్రైమరీ ఇన్చార్జి లీలావతి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి హేమలత సైన్స్ ఉపాధ్యాయులు మారుతి, హేమన్ హిమబిందు,శివ,చైత్ర ప్రత్యూష, షాహీన మరియు పీఈటీలు అశోక్, హరి విద్యార్థులు పాల్గొన్నారు.

అనధికార లేఔట్ లు,భవన నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు

డిటిసిపిఓ సువర్ణ టిపిఏ సుదర్శన్

పెనుకొండ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

నగర పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అనధికార లేఔట్ లు, భవన నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని డిటిసిపిఓ సువర్ణ,టి పి ఏ సుదర్శన్ లు తెలిపారు. శనివారం ఆర్ డిడిటిసిపి సంజీవ కుమార్ ఆదేశాలతో డీటీసీపీఓ సువర్ణ, టి పి ఏ సుదర్శన్ లు ఎల్ఆర్ఎస్, మరియు బిపిఎల్ పి

అనధికారిక లేఔట్ లను పరిశీలిస్తున్న దృశ్యం

పురోగతి గూర్చి పెనుగొండ నగర పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో నాలుగు అనధికార లేఔట్లను పరిశీలించ డం జరిగింది. అనధికార లేఔట్లు, భవనాలు కలిగియున్న ప్రజలు ప్రస్తుతం అమలులో ఉన్న ఎల్ఆర్ఎస్ స్కిముల ద్వారా సద్వినియోగం చేసుకుని క్రమబద్ధీకరించుకొనెల చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక సిబ్బందికి సూచించారు. అదే విధంగా ప్రభుత్వ నియమ నిబందనలు అతిక్రమించి అనధికార లేఔట్ భవనాలు నిర్మాణం చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ వి సతీష్ కుమార్ ,పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ బయటకు తీయడమే లక్ష్యం

క్రీస్తు జ్యోతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ 520 రకాల ప్రాజెక్టలు చేసిన విద్యార్థులు

సోమందేపల్లి ఫిబ్రవరి 28 ప్రభాత వార్త.

క్రీస్తు జ్యోతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు

ప్రతి విద్యార్థి లోని ప్రతిభ బయటకు తీయడమే లక్ష్యం అని క్రీస్తుజ్యోతి పాఠశాల జయమాన్యం, పేర్కొన్నారు శనివారం క్రీస్తుజ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు,రకరకాల 520 మోడల్ ప్రాజెక్టను విద్యార్థులు పెదర్శన లో పెట్టి, అక్కడకి వచ్చిన తల్లిదండ్రులకు, ఇతర పాఠశాల విద్యార్థులకు, మీడియా వారికి ఆ ప్రాజెక్ట్ గురించి క్షుణ్ణంగా వివరించారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ ప్రిన్సిపాల్, ప్రసాద్, ఎండి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండి మన భారత దేశం గురించి వివరించాలని, సైన్స్ గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు, ప్రతి విద్యార్థి లో ఏదో ఒక కళా నైపుణ్యం దాగి ఉంటుందని, దానిని బయటకు తీసి వారి ప్రతిభను ప్రపంచానికి చూపించడం లో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు, ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల చదువుల పై దృష్టి పెట్టి, వారిలో ఏ ప్రతిభ ఉందో, వారు దేని మీద ఆసక్తి గా ఉన్నారో గ్రహించాలన్నారు, ఇలాంటి సైన్స్ ఫెయిర్ నిర్వహణలో విద్యార్థులు తమ ప్రాజెక్ట్ గురించి చూపరులకు వివరించడం తో వారిలోని భయం, టెన్షన్ పోతాయాన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ హరినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు రఘునాథ్, వినోద్ కుమార్, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

మల్బరీ తోటను పరిశీలించిన మంత్రి సవిత

పెనుకొండ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మల్బరీ తోటను పరిశీలిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా మనేసముద్రం గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న రైతు చౌడప్పకు చెందిన మల్బరీ తోటను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత,జౌళి శాఖల మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత రైతుతో మాట్లాడి పంట దిగుబడి, పెట్టుబడి,రాబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మల్బరీ సాగులో ఎదురవుతున్న సమస్యలను కూడా వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా పట్టు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే రైతులకు రోజుకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. న్నదాతసుఖీభవపథకంకింద రూ.20,000 ఆర్థికసహాయం అందిస్తున్నామని తెలిపారు.రేషన్ షెడ్లకు సబ్సిడీతో మంజూరు చేస్తున్నామని, సబ్సిడీ ధరలతో ఎరువులను కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రతి రైతు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

పట్టణ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛ రథం లక్ష్యం

- ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్ - స్వచ్ఛ రథానికి వ్యర్థాలు ఇచ్చి..నిత్యవసరాలు తీసుకెళ్లే అవకాశం

స్వచ్ఛ రథంను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణ, గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం ఏర్పాటు చేసిందని ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్ అన్నారు. పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ అధ్యక్షతన స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ రేగటి నాగరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్ తదితరులతో



చెత్తకు బదులు ఇచ్చే వస్తువుల స్టాల్‌ను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్

కలిసి జండా ఊపి స్వచ్ఛ రథాన్ని, రిబ్బన్ కత్తిరించి వస్తుమార్పిడి స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ పట్టణ, గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను సేకరించడానికి స్వచ్ఛ రథంను ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందన్నారు. పురాతన కాలంలో వస్తువులు మార్పిడి అనే పద్ధతి ఉండేదని వస్తువుకు బదులు వస్తువులను ఇచ్చి పుచ్చుకునేవారన్నారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పొడిచెత్త ఇచ్చి అందుకు బదులుగా నిత్యవసరాలను తీసుకెళ్లవచ్చున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, గాజు వస్తువులు, పుస్తకాలు, పేపర్లు, ఇనుము, అల్యూమినియం, అట్టపెట్టెలు, స్టీల్ తదితర వస్తువులు స్వచ్ఛ రథంలో స్వీకరిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ, మండల పరిషత్ పరిపాలన అధికారి శంకర్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, స్థానిక టీడీపీ నాయకులు ఎం.వరప్రసాద్, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, కాంట్రాక్టర్లు చిన్నముష్టూరు బాషా, ఇంద్రావతి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాలలో కల్తీపై ప్రత్యేక తనిఖీలు

- జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ హెచ్చరిక

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పాల కేంద్రాలలో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలో ఇటీవల పాలలో కల్తీ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలకు దిగారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాల ఉత్పత్తుల తయారీ, నిల్వ మరియు సరఫరా కేంద్రాలపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపారు.అనుమానాస్పదంగా ఉన్న పాల నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపిస్తున్నారు. పరీక్షా నివేదికలు అందిన వెంటనే కల్తీ నిర్ధారణ అయితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు.ఈ క్రమంలో పాల కేంద్రాలు/డైరీలలో తనిఖీలు నిర్వహించి నమూనాలు సేకరించారు.గోపి మిల్క్ డైరీ - ఎనుములపల్లి గాయత్రి చిల్లింగ్ సెంటర్ - జగరాజుపల్లె,విజయ మిల్క్ చిల్లింగ్ సెంటర్ - కొత్తచెరువు,శ్రీజ మిల్క్ చిల్లింగ్ సెంటర్ - కొత్తచెరువు శ్రీ తేజ మిల్క్ డైరీ - బత్తలపల్లి ప్రజలకు హెచ్చరిక పాలలో పిండి పదార్థాలు, వివిధ రకాల నూనెలు, యూరియా మరియు ఇతర హానికర రసాయనాలు కలిపి కల్తీ చేస్తున్నట్లు గుర్తించబడినట్లు అధికారులు వెల్లడించారు.ఇటువంటి కల్తీ పాలను వినియోగించడం వల్ల మూత్రపిండ వ్యాధులు, వాంతులు, విరేచనాలు, జీర్ణ సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారు అధిక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు నాణ్యత లేని పాలపై అనుమానం ఉన్నట్లయితే వెంటనే జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయానికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పాలలో పిండి పదార్థం కల్తీ గుర్తించే సులభ పరీక్షఒక చిన్న గాజు గ్లాస్‌లో 10 మిల్లీలీటర్ల పాలు తీసుకోవాలి.అందులో 2-4 చుక్కలు అయోడిన్ ద్రావణం కలపాలి.రెండు నిమిషాలు గమనించాలి పాలు నీలం రంగులోకి మారితే, అందులో పిండి పదార్థం కల్తీ ఉన్నట్లు భావించవచ్చు.పాల కేంద్రాలు మరియు డైరీ యజమానులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్సులు కలిగి ఉండాలి. లైసెన్స్ లేకుండా పాల విక్రయం చేస్తే ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం-2006 ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. కల్తీ నిర్ధారణైతే జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి చర్యలు కూడా ఉండవచ్చని అధికారులు హెచ్చరించారు.జిల్లా ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ప్రధాన లక్ష్యమని, పాల సరఫరాదారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి అనుమానాలు అయినా వస్తే జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి, శ్రీ సత్యసాయి జిల్లా సెల్ నెం: +91 83098 40804 సంప్రదించాలని తెలిపారు.

బాధితులకు అండగా సీఎం సహాయనిధి

- ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సునీత

రాప్తాడు మండల కేంద్రానికి చెందిన కె.నారాయణస్వామి కుమార్తె చిన్నారి కె.భావన (5) అనారోగ్యానికి గురై విజయవాడలోని అనురాగ్ చిన్న పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆపరేషన్ కోసం రూ.1లక్ష 20వేల ఎల్ఓసిని మంజూరు చేయించి అనంతపురం క్యాంప్ కార్యాలయంలో చిన్నారి తండ్రి నారాయణస్వామికి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసి మంజూరు చేయించిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిన్నారి తండ్రి నారాయణస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీకృష్ణదేవరాయ ఉన్నత పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష అధికారి శైలజా

పాఠశాలను పరిశీలిస్తున్న సమగ్ర శిక్ష అధికారి శైలజా

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ నగరపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్నటువంటి తరగతి గదులను సమగ్ర శిక్ష అధికారి శైలజ పాఠశాల సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ దృష్టికి మా పాఠశాలలో 632 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేశారు. వెంటనే స్పందించి ఖచ్చితంగా తరగతులు జరిగే విధంగా వీటిని పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత, ఉపాధ్యాయులు కరుణ, పుల్లమ్మ, రవీంద్ర, రామాంజనేయులు, జనార్ధన్, యుగంధర్, శ్రీనివాసులు, రమేష్, చిక్కిరప్ప, హనుమంతురెడ్డి లావణ్య, నలిని సునంద లక్ష్మీదేవి, హైమావతి, ప్రతిమ, గ్రేసమ్మ, కమలమ్మ, రజని, మహాలక్ష్మి, దీప, రాజలక్ష్మి పాల్గొన్నారు.

ఐసిఏఐ ఉమ్మడి అనంతపురం జిల్లా చైర్మన్‌గా అరవింద్‌రామ

ఐసిఏ ఉమ్మడి జిల్లా చైర్మన్ అరవవింద్‌రామకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఇనిస్ట్యూట్ అఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ అఫ్ ఇండియా సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ ఉమ్మడి అనంతపూర్ శాఖా చైర్మన్‌గా ఛార్టర్డ్ అకౌంటెంట్ అరవింద్‌రామ ఎన్నికయ్యారు. జేఎన్టీయూఏ ఎదురుగా ఉన్న ఆ శాఖా కార్యాలయంలో కేంద్ర బడ్జెట్‌లో జిఎస్‌టి యెక్క ప్రాముఖ్యతపైన ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ లక్ష్మిచెన్నకేశవ ద్వారా అవగాహన సదస్సు ను నిర్వహించి జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా దక్షిణ భారత ప్రాంతీయ చైర్మన్ సిఏ ముప్పాళ్ల సుబ్బారావు, వైస్ చైర్మన్ సిఏ సునీల్ కుమార్ మండవ, బ్రాంచ్ ఎక్స్ అఫిసియో సిఏ యెర్ర తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అరవింద్‌రామ మాట్లాడుతూ.. సి ఏ విద్యార్థులకు అన్ని వసతులు కలిగిన లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్, ఓరియెంటేషన్ కోర్స్, అడ్వాన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్, మేనేజ్మెంట్ కమ్యూనికేషన్ కోర్స్‌లకు శిక్షణ తరగతులు, తొందర్లో బ్రాంచ్‌లో స్టడీ హాల్ ఓపెన్ చేస్తామని తెలిపారు. శాఖా వైస్ చైర్మన్‌గా సిఏ మహమ్మద్ అబ్దుల్ రకీబ్, కార్యదర్శిగా సిఏ రష్మీ ఐనాపూర్, కోశాధికారిగా సిఏ రాకేష్ గుప్త, సికాసా చైర్మన్‌గా సిఏ వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యుడిగా సిఏ ఫణి కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ చైర్మన్లు, ఉమ్మడి అనంతపూర్ జిల్లాలోని ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ పాల్గొన్నారు.

సజ్జల వ్యాఖ్యలపై మండిపడ్డ సిమెంట్ పోలన్న

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై టిడిపి నేత వడ్డే సిమెంట్ పోలన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారని, రైతు సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లలోపే రైతులకు అండగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే చెందిందన్నారు. అదేవిధంగా హంద్రీ నీవా కాలువను విస్తరించి సాగునీరు అందించిన ఘనత కూడా టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, వైసీపీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని వడ్డే సిమెంట్ పోలన్న అన్నారు.

వైభవంగా సైన్స్ డే వేడుకలు

సైన్స్ నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్‌లో గల భాష్యం విద్యాసంస్థల్లో విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని కనుల పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ బాటనీ హెచ్ఓడి డాక్టర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ.. ఈ ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టను తయారు చేయడం, ఆ ప్రాజెక్టులను వివరించారు. విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడ్ ఈవో రవి వర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు మంజూరు చేస్తాం..!

- గ్రామాల్లో తాగునీరు,రోడ్ల సమస్యలు రానివ్వం

- ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత,అధికారులు,

ఆత్మకూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఎస్సీ కాలనీ,జయరాం కాలనీలో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. పింఛన్లు పంపిణీ చేసే సమయంలో గ్రామ ప్రజలు ఇంటి స్థలాలు,డ్రైనేజ్ సమస్యలు, కొత్త పింఛను పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీరు,రోడ్ల సమస్యలు మీద పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిశామని,ఆయన నిధులు మంజూరు చేస్తామని హామీయిచ్చారని తెలిపారు. త్వరలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి,తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చూపిస్తామన్నారు.ఆత్మకూరు మండలంలో రెండు ఏళ్లలో 15 కోట్లు నిధులతో గ్రామాలకు తారు రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటికకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించి రోడ్డు వేయ్యాలని,కొత్త వాటర్ ట్యాంక్‌ను నిర్మించాలని కోరారు. వాటి పరిష్కారానికి 30 లక్షల నిధులు కేటాయించినట్లు కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మినాయక్,ఎంపిడిఓ లక్ష్మినరసింహ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి శివకుమార్, విభిన్నవంతుల కార్పోరేషన్ చైర్మెన్ నారాయణస్వామి,హిందూపురం పార్లమెంట్ ప్రతినిధి శశాంక్ చౌదరి,మండల కన్వీనర్,మాజీ ఎంపిపి మారెక్క,మాజీ జడ్పీటిసి కుళ్లాయప్ప,మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,మాజీ కన్వీనర్లు సూరి,పిల్లల వేణుగోపాల్,రాప్తాడు నియోజకవర్గ వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి,మండల తెదేపా నాయకులు రాజారమేష్, మందల అక్కులప్ప,అదెప్ప,రామదాను,పూల ఓబుళపతి,బాబా, దొడగొట్టు సుధాకర్,ఉపేంద్ర చౌదరి,పి.యాలేరు గ్రామ బూత్ కమిటీ సభ్య రాలు గొంగటి జయశీల, జానారెడ్డి,లోకనాథ్‌రెడ్డి,బొమ్మయ్య, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉమర్ అలీషా సాహిత్యానికి విస్తృత ప్రచారం అవసరం

- జయంతి సభలో డా. పతికి రమేష్ నారాయణ

డాక్టర్ ఉమర్ అలీషా చిత్రపటానికి నీరాజనాలు అర్పిస్తున్న కమిటీ సభ్యులు

అనంతపురం వైద్యం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సుప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త, కవి డాక్టర్ ఉమర్ అలీషా సాహిత్యానికి విస్తృత ప్రచారం అవసరమని విశ్రాంత ప్రిన్సిపాల్ డా. పతికి రమేష్ నారాయణ అన్నారు. లలిత కళా పరిషత్ వేదికగా నిర్వహించిన కవిశేఖర డాక్టర్ ఉమర్ అలీషా 141వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజుద్దీన్ అహమద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన డా. పతికి రమేష్ నారాయణ మాట్లాడుతూ, ఉమర్ అలీషా పార్లమెంట్ సభ్యునిగా, పీఠాధిపతిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తెలుగు భాషా సాహిత్యానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. సూఫీ సిద్ధాంతంతో కల్మషరహితమైన జ్ఞాన మార్గాన్ని ప్రజలకు చూపిన మహనుభావుడని కొనియాడారు. అయితే ఆయన రచనలు విస్తృతంగా అందుబాటులో లేకపోవడం విచారకరమని తెలిపారు. భీమవరం ఉమర్ అలీషా సాహితీ సమితి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ద్వారా కొంతమేర ప్రచారం జరుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. 7వ, 10వ తరగతుల తెలుగు పాఠ్యాంశాలలో ఉమర్ అలీషా రచనలు చేర్చడంలో అనంతపురం సాహితీ వేత్తల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాగర్లమూడి శ్యామసుందర శాస్త్రి ఉమర్ అలీషా సాహిత్యాన్ని పరిచయం చేస్తూ కవితా పఠనం చేశారు. కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి గుంటి మురళీకృష్ణ, కార్యదర్శి సుంకర రమేష్, కార్యవర్గ సభ్యులు డా. నగరూరు రసూల్, తెలుగు వెలుగు సాహితీ సమాజ సంస్కృతి అధ్యక్షుడు టి.వి.రెడ్డి, అనంతపురం మ్యాగ్జిన్ ఎడిటర్ తోట నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస రెడ్డి,మాజీ విశాలాంధ్ర మేనేజర్ చెట్ల ఈరన్న, కళాకారులు సోమిరెడ్డి, రామాంజనేయులు, శివ, జి.జె. ఎర్రిస్వామి, మల్లెల జయరామ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు శ్రీకాంత్, సుదర్శన్ రెడ్డి, అస్లాం, లోకేష్ పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే వేడుకలు

నమూనాలను ప్రదర్శిస్తునన్న విద్యార్థులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 28,ప్రభాత వార్త

హౌసింగ్ బోర్డ్, ఆదర్శ నగర్‌లోని ఇన్ఫినిటీ పాఠశాలలో ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. భారత ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ గారు "రామన్ ఎఫెక్ట్" ను కనుగొన్న ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రైమరీ నుండి హైస్కూల్ వరకు విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శనకు ఉంచారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు ఎంతో సృజనాత్మకంగా, స్ఫూర్తిదాయకంగా ఉండి, వారి పరిశోధనా దృక్పథం మరియు విజ్ఞానంపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబించాయి. చిన్నారుల ప్రతిభ, స్పష్టమైన వివరణలు మరియు ఆత్మవిశ్వాసం కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జి. వెంకట చలపతి గారు, లెక్చరర్ ఇన్ ఫిజిక్స్, ఆర్ట్స్ కాలేజ్, అనంతపురం విచ్చేసి విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. అలాగే ప్రిన్సిపల్ జె. రాజేశ్వరి గారు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు ఇతరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇన్ఫినిటీ పాఠశాలలో నిర్వహించిన ఈ సైన్స్ డే వేడుకలు విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచాయి.

గార్లదిన్నెలో ఫింఛన్ల పంపిణీ 98 శాతం పూర్తి

ఎంపిడిఓ ఎం. గోపాల్.

గార్లదిన్నె, ఫిబ్రవరి 28,ప్రభాత వార్త

గార్లదిన్నె మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ ఫించన్ల పంపిణీ కార్యక్రమం 98 శాతం పూర్తయినట్లు ఎంపిడిఓ ఎం. గోపాల్ తెలిపారు. మండలంలోని గ్రామాలు, వార్డుల వారీగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ఫించన్లు అందజేస్తున్నారని చెప్పారు.మొత్తం 7,576 మంది లబ్దిదారులకు గాను రూ. 3,41,26,500 (మూడు కోట్ల నలభై ఒక లక్ష ఇరవై ఆరు వేల ఐదు వందలు) రూపాయలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన అర్హులైన లబ్దిదారులకు కూడా త్వరితగతిన ఫించన్లు అందజేసి 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఓ తెలిపారు.

ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

- లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే

కృష్ణాపురంలో వికలాంగుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి, అనంతపురం ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి

గార్లదిన్నె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేశారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28నే లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచే వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గేట్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ రంగనాయకులు (పాండు), డీసీ చైర్మన్ శేఖర్ నాయుడు, ఇల్లూరు రామంజీ, వడ్ల రాము, గుర్రం శ్రీనివాసులు, సుంక, తహసీల్దార్ బండారి ఈరమ్మ,ఎంపీడీవో ఎం. గోపాల్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ నగరంలో మహిళా పోలీసుల సైకిల్ ర్యాలీ

అనంతపురం క్రైమ్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో శనివారం మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళా విభాగం డిఎస్పి మహబూబ్ బాషా, అర్బన్ డిఎస్పి శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం కూడలి, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్, క్లాక్ టవర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. డిఎస్పిలు మాట్లాడుతూ... మహిళలపై జరిగే నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు."మహిళలు భయపడకుండా ముందుకు రావాలి. సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. మహిళా హెల్ప్‌లైన్, శక్తి టీమ్స్ వంటి సేవలను వినియోగించుకోవాలి" అని సూచించారు. సమాజంలో మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కుటుంబ స్థాయి నుంచే బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలన్నారు. యువతలో లింగ సమానత్వంపై చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా పోలీస్ సిబ్బందితో పాటు శక్తి టీమ్స్ ర్యాలీలో పాల్గొని మహిళా రక్షణ, చట్టపరమైన అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై ప్రజలకు సందేశం అందించారు. ఈకార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ శక్తి టీమ్స్, అలాగే కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

అనంతపురం క్రైమ్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రైల్వే స్టేషన్ లో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

అనంతపురం రైల్వే స్టేషన్‌లో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని రైలు మార్గం ద్వారా అక్రమ రవాణాను అరికట్టే చర్యల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున నుంచే తనిఖీలు ప్రారంభించారు. పొరుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండి వచ్చే రైళ్లు, రైల్వే స్టేషన్, రైల్వే పార్శిల్ కార్యాలయాల్లో డాగ్ స్క్వాడ్ సాయంతో త్రీటౌన్ పోలీసులు సోదాలు చేపట్టారు. సి.ఐ. రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్సై శరత్చంద్ర ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగించారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా నార్కోటిక్స్ గుర్తించడంలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన "టైగర్" జాగిలం సాయంతో రైళ్లలో, ప్రయాణికుల లగేజీల్లో , అనుమానితుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఒడిశాలోని భువనేశ్వర్ నుండి బెంగళూరుకు జిల్లా కేంద్రం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లలో తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు తనిఖీలు కొనసాగించారు. గంజాయి, అక్రమ మద్యం, ఇతర నిషేధిత పదార్థాల రవాణా జరగకుండా లోతైన పరిశీలనలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వారి లగేజీలను డాగ్ స్క్వాడ్ సహాయంతో సమగ్రంగా తనిఖీ చేశారు.

డంపింగ్ యార్డు మూసివేత

డంప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం పంచాయితీ పరిధిలో బండి రామాంజినేయులు స్థలంలో బయటి ప్రాంతాల నుంచి వ్యర్థాలను తీసుకొచ్చి పొలంలో డంప్ చేయడం, దహనం చేస్తున్నారని ప్రజల నుంచి సమాచారం అందడంతో శనివారం పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, గ్రామ సర్పంచు వెంకటరాముడు డంపింగ్ యార్డును పరిశీలించి కంపెనీ ప్రతినిధితో మాట్లాడి డంపింగ్ యార్డును వెస్ట్ నర్సాపురం నుంచి తరలించడం జరిగిందని సర్పంచు వెంకటరాముడు తెలిపారు. అనంతరం డంపింగ్‌యార్డును మూసివేసి మంటలను ఆర్పి వేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్న జలాలపురంలో పింఛన్ల పంపిణీ

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ యూత్ నాయకుడు సుధాకర్, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1వ తేది ఆదివారం కావడంతో ఫిబ్రవరి 28వ తేదినే పింఛన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి

- చౌక ధాన్యపు డీలర్లకి జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఆదేశం

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

అనంతపురము జిల్లాలోని 6,74,333 రైస్ కార్డుదారులకు సరిపడా నిత్యావసర సరుకులు చౌక ధరల దుకాణాలకు కేటాయించడం జరిగింది. ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు తిరిగి సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ షాపుల వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేయబడును. కార్డుదారులు తమకు దగ్గరలోగల ఏ చౌక ధరల దుకాణం వద్దనైన నిత్యావసర సరుకులను పోర్టబిలిటీ ద్వారా పొందవచ్చును. నిత్యావసర సరుకులు అందవని ఏ ఒక్క కార్డుదారుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. మార్చి నెల 2026 నెలకుగాను, బియ్యం ఉచితంగా, మరియు బియ్యంకు బదులుగా జొన్నలు మరియు రాగులు 3 కేజీల వరకు ఉచితంగా పొందవచ్చును. ప్రాధాన్యత బిపిఎల్ కార్డుకు చక్కర 1/2 కేజీకి, 17/రూపాయలు/ఎఎవై కార్డుకు కేజీ. 13.50/ రూపాయల చొప్పున పంపిణీ చేయబడును. జిల్లాలోని కార్డుదారులందరూ వినియోగించుకోవచ్చును. అలాగే 1 కేజీ గోదుమపిండి 20/ రూపాయల చొప్పున పంపిణీ చేయబడును. జిల్లాలోని 65 సంవత్సరములు పైబడిన 64,172 రైస్ కార్డుదారులకు, వికలాంగులకు మరియు అనారోగ్య కారణంగా మంచానికి పరిమితమైన కార్డుదారులందరికి ఈ నెల 26వ తేది నుండి వారికి కేటాయించిన నిత్యావసర సరుకులు సంబంధిత చౌక ధరల దుకాణదారులే, కార్డుదారుల ఇంటి వద్దకు వచ్చి అందజేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ చెప్పారు.

ఎస్‌విఐటిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు !

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోనే హంపాపురం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ వి.బి.ఆర్.శర్మ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ డి.మురళీధర్ రావు పాల్గొన్నారు. విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ మోడల్స్‌ను ప్రదర్శించి తమప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా డా.డి.మురళీధర్‌రావు మాట్లాడుతూ..సైన్స్ డే యొక్క ప్రాముఖ్యత, శాస్త్ర విజ్ఞాన అభివృద్ధి, నేటి యువతలో పరిశోధనా దృక్పథం పెంపొందించాల్సిన అవసరం గురించి వివరించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు కళాశాల ఎం.డి.వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.టి.విష్ణువర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డా.ఎ.చంద్రబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డిటీ ఎఫ్‌సిఆర్ఎ సాధనకై కదులుదాం

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్ సాదనకై కరపత్రం విడుదలచేస్తున్న నాయకులు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధికి అండగా ఉన్న అనంత ప్రజల గుండె చప్పుడు ఆర్‌డిటీ ఎఫ్‌సిఆర్ఎ సాధనకై కదులుదాం,మార్చి 4న బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం దగ్గర జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని శనివారం దళిత,గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహాత్మ జ్యోతిరావుపూలే,ఫెర్రర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్నఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, బుక్కరాయసముద్రం సర్పంచు పార్వతి,సిద్దరాచెర్ల గ్రామ సర్పంచు రామాంజనేయులు,గంగరాజు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుళ్ళాయప్ప,సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర,చంద్ర,నల్లప్ప,భాస్కర్ తదితిరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ అనంతపురం జిల్లాలో నిత్యం కరువు,వలసలు, ఆత్మహత్యలు, విద్య, వైద్యం సదుపాయాలు లేని జిల్లాగా ఆర్డీటీ రాక ముందు ఉన్న పరిస్థితి, ఆర్‌డిటి వచ్చినతరువాత కొద్దిగా అభివృద్దిలో మార్పు వచ్చిందని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి.1969లో ఫాదర్ విన్సెంట్ ఫెర్ర్ కుటుంబం అనంతపురంలో సేవలు చేయడానికి వస్తే అనేక అవమానాలు ఆటంకాలు భరించి తమ సంస్థ ద్వారా చాలా పట్టుదలతో ప్రజల భాగస్వామ్యంచేసి సామాజిక తరగతులకు,జిల్లా అభివృద్దికి ఎనలేని కృషిచేశధారు.మార్చి 4న చేపట్టే కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

గుమ్మేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పింఛన్లను పంపిణీ చేస్తున్న దేగల దంపతులు

మండల పరిదిలోని గుమ్మేపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి శనివారం గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1వ తేది ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగా ఫిబ్రవరి 28వ తేది శనివారమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేగల శ్రీనివాసులు, దేగల నారాయణస్వామి, కురుబ ఓబుళపతి, వడ్డే రామాంజినేయులు, దేగల లక్ష్మయ్య, ఓబుళపతి, ఎరిస్వామి, ఆదిరెడ్డి, బోయ నరసింహులు, కురుబ శంకరయ్య, బెస్త రంగయ్య, సచివాలయ ఉద్యోగులు కేశవ, నాగార్జున, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల హౌసింగ్ ఏఈగా శశికళ

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

శింగనమల హౌసింగ్ ఏఈగా శశికళ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నార్పల మండల పరిధిలోని బండ్లపల్లి సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శశికళను శింగనమల హౌసింగ్ ఏఈగా బదిలీపై నియమించినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులును కూడేరు మండలం హౌసింగ్ ఏఈగా బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు.

04ATP13_04ATP13.qxd 28-02-2026 PM 11:31 Page 1

ప్రజల వద్దకు పాలనకు శ్రీకారం.. చుట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే

- చంద్రబాబు కృషితో..కరువు సీమ సస్యశ్యామలం - రాష్ట్ర ప్రజల వద్ద జగన్..నైతిక విలువలు కోల్పోయాడు

- మీడియా సమావేశంలో స్పష్టం చేసిన కదిరి - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో వృద్ధులు వికలాంగులు, వితంతువులు, జబ్బు బారిన పడినవారు పింఛన్ల కోసం ఎదురుచూసే పని లేకుండా ఒకటవ తారీఖుకు ముందే ప్రజాసేవలో ప్రజాప్రతినిధులు అన్న నినాదంతో పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కదిరి పట్టణంలోని 10 వార్డులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రాన్ని పురోగమన దిశగా తీసుకుపోవాలన్న దృఢ సంకల్పంతో ప్రజల వద్దకే పాలనకు శ్రీకారం చుట్టి రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, విద్యా దీవెన, నిరుద్యోగులకు ఉద్యోగాలు వంటి పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి చెల్లిందన్నారు. కరువు సీమకు ఎక్కడ చుక్కనీరు లేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కరువు సీమకు సాగునీరు తాగునీరు అందించి అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల కు చెందిన రైతుల పొలాలను సస్యశ్యామలం చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపాడన్నారు. ఎన్డీఏ కూటమి నేతృత్వంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంగా జరుగుతుండడంతో రాష్ట్రంలో అభివృద్ధి నా భూతో నా భవిష్యత్తు అన్న చందాన జరుగుతుంటే అది చూసి ఓర్వలేని మాజీ ముఖ్యమంత్రి జగన్ అసత్య ప్రచారాలు చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై లేని పూని అబాండాలు వేయడం సమంజసమేనాలని కందికుంట హితవు పలికారు. రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు ఒడిదుడుకులు లేకుండా అహర్నిశలు ప్రజాసంక్షేమమే పరమావధిగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధికి పెద్ద అవరోధంగాను, అడ్డంకిగాను మారి రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. సొంత బాబాయిని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని ప్రజా కురుక్షేత్రంలో తీవ్రంగా నష్టపోయి పరాభంపాలైన జగన్‌లో మార్పు లేదన్నారు. రాష్ట్ర ప్రజల వద్ద నైతికంగా ఓటమిపాలైన ఇతని పైశాచిక విమర్శలు మానుకోలేదని కందికుంట ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించి సహకరిస్తే ప్రజలు స్వాగతిస్తారని ఈ సందర్భంగా కందికుంట వెంకట్ ప్రసాద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాద్ న్నిసా బాబు దిన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఐదు దశాబ్దాల ఎదురుచూపులకు ముగింపు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

- రోడ్డు నిర్మాణానికి శ్రీకారం మిత్రుడి సహకారంతో బ్రిడ్జి నిర్మాణానికి కూడా నాంది

అమిలినేని సురేంద్రబాబు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం, బ్రిడ్జ్ నిర్మాణం కొనసాగుతున్న దృశ్యం , ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఐదు దశాబ్దాలుగా కలగానే మిగిలిపోయిన రహదారి కల ఇప్పుడు నిజమవుతోంది. కళ్యాణదుర్గం నియోజ కవర్గంలోని బ్రహ్మసముద్రం మండలానికి కళ్యాణదుర్గం నుండి సరైన రోడ్డు మార్గం లేక ప్రజలు దాదాపు 50 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో బురదమయమైన దారులు, నిలిచిపోయిన నీరు, అత్యవసర సేవలకు ఆటంకం ఇవి అన్నీ అక్కడి ప్రజల నిత్యజీవితంలో భాగమై పోయాయి.ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎన్నో నాయకులు వచ్చారు, హామీలుఇచ్చారు. కానీ ఆహామీలుకాగితాలకే పరిమితమ య్యాయి. తమ సమస్యను ప్రపంచానికి తెలియజేయా లనే సంకల్పంతో ప్రజలు రస్తారోకోలు, ఆందోళనలు చేపట్టారు. వర్షపు నీటితో నిండిన గుంతల్లో నాట్లు వేసి వినూత్న నిరసనలు తెలియజేశారు. అయినా పరిష్కారం మాత్రం కనిపించలేదు. అలాంటి సమయంలో అభివృద్ధి నే అజెండాగా తీసుకుని ప్రజల ముందుకు వచ్చిన కమిలినేని సురేంద్రబాబు ఎన్నికల సమయంలో రహదా రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటూ బ్రహ్మస ముద్రం మండలానికి కళ్యాణదుర్గం నుండి బొమ్మగానిపల్లి గ్రామం వరకు రూ. 3.05 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. కేవలం రోడ్డు నిర్మాణమే కాకుండా, కన్నేపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో తన మిత్రుడైన కాంట్రాక్టర్ సహకారంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నింపింది. ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి ముందడుగు వేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఆర్ అండ్ బి అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టారు. దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న వేళ మండల ప్రజల్లో ఆనందో త్సాహాలు వెల్లివిరుస్తు న్నాయి. "మాట ఇచ్చి నిలబెట్టే నాయకుడు మా నియోజకవర్గానికి లభించడం మా అదృష్టం" అని స్థానికులు భావోద్వేగంతో చెబుతు న్నారు. అభివృద్ధి పథంలో కళ్యాణదుర్గం నియోజ కవర్గాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఎమ్మెల్యే చేస్తున్న కృషి సర్వత్ర ప్రశంసలు అందుకుంటోంది. ఐదు దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ అభివృద్ధి దిశగా పడిన ఈ అడుగు బ్రహ్మసముద్రం మండల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలవనుంది.

వేటపాలెం ప్రమాదం దురదృష్టకరం

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

వేటపాలెం ప్రమాదం దురదృష్టకరం అని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విషయం తెలియగానే దిగ్భ్రాంతి చెందిన నట్లు ఆయన తెలియజేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. కాకినాడ జిల్లా వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి 18 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఇన్‌సెట్‌లో ప్రమాద సంఘటన

ఆదివారం వచ్చిందంటే టెన్షన్...!

మొదటిపేజీ తరువాయి... మూడు నుండి నాలుగు గంటల సమయం పడుతుంది. అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న హాస్టల్స్ లో అయితే పూరీలు తయారు చేయడానికి 5 గంటల పైన సమయం పడుతుంది. అలా ఆదివారం వచ్చిందంటే వర్కర్లు ఉదయం నాలుగు గంటలకే నిద్రలేచి హాస్టల్స్కు వచ్చి పిండి నానబెట్టి, కొంతసేపటికి తిక్కి, నూనెలో వేయించి ఉదయం 7:30 విద్యా ర్థులకు పెడుతున్నారు. అలా వర్కర్లు పడుతున్న ఇబ్బందులను చూసి పలుచోట్ల వార్డెన్లు కూడా వారికి సహాయంగా పూరీలు తిక్కడం, నూనెలో వేయించడం లాంటివి చేస్తున్నారు. మరికొన్ని చోట్ల అయితే వర్కర్ల బాధలు చూడలేక ... నష్టం వస్తుందని తెలిసినప్పటికీ రెడీమేడ్ పూరీలను కొనుగోలు చేసి హాస్టల్స్ లో నూనెలో వేయించి విద్యార్థులకు పెడుతున్నారు. ఇలా పూరీలు తయారుచేసి పెట్టడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, మెనూలో పూరీ తొలగించాలని, ఆ పూరీ కూడా పౌష్టిక ఆహారం కాదని, దాని స్థానంలో పౌష్టిక ఆహారంతో కూడిన అల్పాహారం పెట్టాలని ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్స్ వార్డెన్ల వార్డెన్ల సంఘం రాష్ట్ర నాయకులు కలిసి ఆయా సంక్షేమ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి పదుల సంఖ్యలో అర్జీలు ఇవ్వడం జరిగింది. అయినా కూడా ఆ విషయాన్ని ఉన్నతాధికారులు పట్టించుకోలేదు. దీంతో చేసేదేమీ లేక అవస్థలు పడుతూ ఆదివారం విద్యార్థులకు టిఫిన్ పూరీలు తయారుచేసి పెడుతున్నారు. ఎక్కువమంది విద్యార్థులు ఉన్న పలు హాస్టల్స్ లో విద్యార్థులతో కూడా పూరీలు తయారు చేయిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని హాస్టల్స్ లో ఇదే పరిస్థితి ఉంది. ఎలాంటి పోషకాలు లేని పూరీ తయారు చేసి పెట్టడానికి గంటల సమయం పడుతుంది. దాని స్థానంలో పౌష్టిక ఆహారంతో కూడిన అల్పాహారం పెడితే విద్యార్థుల ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని, వర్కర్లకు , వార్డెన్ లకు టెన్షన్ తగ్గే అవకాశం ఉంది. అయితే దీనిపైన ఆయా సంక్షేమ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

- మార్చి 4న సీఎంతో సమావేశం నేపథ్యంలో శ్రీరామ్‌తో కలిసి కీలక భేటి

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించిన, రాప్తాడు పరిధిలోని సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. మార్చి 4న ముఖ్యమంత్రి చంద్ర బాబుతో అనంతపురం జిల్లా నేతల సమావేశం ఉన్న నేపథ్యంలో ఆమె కలెక్టర్‌తో ప్రత్యేకంగా కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల్లోని సమస్య ల గురించి కలెక్టర్‌కు వివరించారు. జిల్లాల వారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మూడు మండలాల సమస్యల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండల కాలనీల పరిధిలో ప్రవహించే నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి రూ.40కోట్లు, జల జీవన్ మిషన్ నిధులతో పీఏబీఆర్ నుంచి నిర్మిస్తున్న పైప్ లైన్‌కు సంబంధించిన పెండింగ్ బిల్స్ క్లియరెన్స్ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్‌తో ఈ అంశాల గురించి మేము మాట్లాడామని తమరు కూడా చర్చించాలని కోరారు. అన్ని అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. నిధులు వచ్చేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. మరోవైపు ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుంచి స్మశానానికి వెళ్లే దారి పరిష్కారం, రోడ్డు నిర్మాణం గురించి ప్రత్యేకంగా వినతి పత్రం అందజేశారు. ఎవరైనా చనిపోతే.. మృతదేహాన్ని తీసుకెళ్లాలంటే.. వర్షపు నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అక్కడ సి.సి రోడ్డు, డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ఓ.ఆనంద్ ఎమ్మెల్యే సునీతకు హామీ ఇచ్చారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

పింఛన్లను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పుట్టపర్తి మండలం కప్పలబండ గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసాఖి పథకం కింద లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛను సక్రమంగా అందుతుందా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పింఛను పంపిణీ నిమిత్తం వచ్చిన వారి ప్రవర్తన ఎలా ఉంది, గౌరవంగా మాట్లాడుతున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పారదర్శకంగా, సకాలంలో పింఛన్ల పంపిణీ జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు. గ్రామంలో ఎన్ని పింఛన్లు ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు. అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, మొత్తం నూరు శాతం పింఛన్లను పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో , డిఆర్డిఏ పిడి నరసయ్య, తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి ,సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సంస్థలను కాపాడుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీష్

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాల అభివృద్ధిలో ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అమోఘమని, అలాంటి సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమా యాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని షాదీ మహల్‌లో జిల్లాకౌన్సిల్ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జగదీష్, వేమయ్య యాదవ్ మాట్లాడుతూ సత్యసాయి ట్రస్ట్ అందిస్తున్న సేవలు వెనకట్టలేనివని ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలన్నా రు. ఆర్డిటి సంస్థకు వస్తున్న విదేశీ విరాళాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ సేవలు స్తంభించిపో యే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని పేర్కొన్నారు.దశాబ్దాలుగా బడుగు బలహీన వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో అపూర్వమైన సేవలందించిన ఆర్డిటి సంస్థపై విదేశీ విరాళాల చట్టంపునరుద్ధరణ జరగాల్సినఅవసరం ఉందన్నా రు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పేరు మారుస్తూ నిధుల కోత విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి ఖాతాలను పునర్దించడానికి ఏప్రిల్ 9 వరకు వేచి చూస్తామని అనంతరం అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని స్వచ్ఛందంగా బంధు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వినోద్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాటమయ్య, ఆంజనేయులు, ఈఎస్ వెంకటేష్, జింక చలపతి, మధు, బాలస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు భీమా చెక్కులు పంపిణీ

డి.హీరేహాల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నిర్మలమ్మకు బీమా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలువ

తెలుగుదేశం కార్యకర్తల కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రమాద బీమాతో ఆదుకొని బాధిత కుటుంబాలు జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అండగా నిలుస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో



నేత్రావతి కి భీమా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలువ

డి.హిరేహాళ్ మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మురడి గంగాధర ల ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబ సభ్యులకు తెదేపా అందించే రూ. 10 లక్షల ప్రమాదబీమా చెక్కులనుఅందజేశారు. డి.హిరేహాళ్ మండల పరిధిలోని పాత హడగలి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త పొన్నూరు స్వామి ప్రమాదవశాత్తు మరణించగ ఆయన భార్య నిర్మలమ్మకు కుటుంబ సభ్యులు ఆగ్రామ తెదేపానాయకుల సమక్షంలో తెదేపా ప్రమాద బీమా చెక్కు రూ. 5 లక్షల చెక్కును అందించారు. మండల పరిధిలోని ఓబులాపురం గ్రామానికి చెందిన వాసుకోటి మంజునాథ్ ప్రమాదంలో మృతి చెందడంతో తెదేపా అందించే ప్రమాద బీమా సొమ్ము ఆయన సతీమణి నేత్రావతికి రూ. 5 లక్షల చెక్కును ఆ గ్రామ తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప్ప ఆ గ్రామ తెదేపా నాయకుల సమక్షంలో అందజేశారు. ఈ మొత్తం ప్రమాద బీమా సొమ్ము రూ. 10 లక్షలను ఆయా కుటుంబాల ఖాతాలకు ఎమ్మెల్యే జమ చేయించారని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, ఆ పార్టీ నాయకులు తెలిపారు. టిడిపికి అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా పని చేస్తూ వారిద్దరు మృతి చెందారు. కుటుంబ పెద్దల మరణంతో మానసికంగా కృంగిపోయిన ఆయా కుటుంబాలను పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆర్థిక అభివృద్ధికి చేయూతనివ్వడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రమాద బీమా సొమ్ము అందించి ఆందోళన జరిగిందని ఆయన పేర్కొన్నారు. పార్టీకి ఎంతో సేవచేసిన వారుకుటుంబాలు ఆత్మస్థైర్యం తో బలపడే వరకు ఈ మొత్తం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబుళాపురం రామకృష్ణ, వెంకటేశులు, బి.వి.ఆర్, బించే బసప్ప, పండ్రప్ప, లక్ష్మన్న, ఓబులేసు, వాల్మీకి చెన్న వీర, రాజా, సిద్ధ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అద్భుతమైన పాలన అందిస్తున్న చంద్రబాబు

- జిల్లా టిడిపి నేతలు పూల నాగరాజు, వెంకటశివుడుయాదవ్, గుమ్మనూరు ఈశ్వర్

- సచివాలయ ఉద్యోగులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

టిడిపి జిల్లా నేతలను గజమాలతో సత్కరిస్తున్న యువనేత రవి, ఎన్టీఆర్ భరోసా పెన్షనర్లను పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా నేతలు

పామిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నా రని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్ వెంకటశివుడు యాదవ్, పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులతో కలిసి శనివారం ఆపార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మెన్ వెంకటశివుడుయాదవ్. పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషాన్ని నింపటా నికి ప్రభుత్వం ప్రతినెల ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుండటం గర్వకారణం అన్నారు. సామాజికభద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతు న్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజల అభ్యున్న తికి పాటుపడుతున్న ముఖమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రానికి మార్గదర్శకులు నిలుస్తున్నారని కొనాయాడా రు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వం రాష్ట్రంలోని ఏదో ఒక గ్రామంలో ముఖమంత్రి చంద్రబాబునాయుడు ప్రతినెల పెన్షన్ల పంపిణీకీ హాజరవుతుండటమే అందుకు నిదర్శనం అని తెలియజేశారు. అనంతరం పెన్షన్ లబ్ధిదారులతో కొద్దిసేపు ముచ్చటించిన నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాధిస్తున్న ప్రగతిని వివరించారు. అంతకుముందు టిడిపి యువనేత రవి పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ పూల నాగరాజు, వెంకటశివుడుయాదవ్, గుమ్మనూరు ఈశ్వర్‌ను గజమాలతో సత్కరిస్తూ వారికి ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరీ, పామిడి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్, రూరల్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులునాయక్, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్తిమల ప్రభాకర్‌చౌదరీ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ పఠాన్ ఖలంధర్, బాబా ఫకృద్దీన్, నాయకులు రాజేష్‌నాయక్, కరూరు శివశంకర్, గాధిలింగగౌడ్, ఓబుళాపురం వెంకటేష్, వడ్డే ఆనంద్, సుదర్శన్, దాసరి నిరంజన్, పల్లె శ్రీనివాసులు, తిమ్మప్ప, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

-పల్లకీలో ఊరేగిన చంద్రమౌళీశ్వరుడు

చంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, చంద్రమౌళీశ్వరుని పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఫిబ్రవరి 21వ తేది నుండి ప్రారంభమైన గవిమఠ సంస్థానంలో వెలిసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ ద్వాదశి శనివారంతో ముగిసాయి. రాత్రి వసంతోత్సవం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి ఆధ్వర్యంలో వైభవంగా, సాంప్రదాయ బద్దంగా జరిగింది. బ్రహ్మోత్స వాలకు అంకురార్పణ జరిగిన కంకణధారణము తొలిరోజు మట్టి పాత్రల్లో పోసిన నవధాన్యాలను కంకణ మంటపం నుండి తీసి కార్తీకం తెలియచెప్పారు. అంతకుమునుపు చంద్రమౌళీశ్వరస్వామి ఉత్స వ మూర్తిని పల్లకీలో కొలువుదీర్చి ఎదురుబసవన్న గుడివరకు మేళతాళాల మధ్య ఊరేగించారు. గవి సిద్దేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం మట్టి పాత్రలో మొలకెత్తిన విత్తనాలను మేళతాళాలతో సంప్రదాయం ప్రకారం మఠం ఆవరణలో గల బావిలో నిమజ్జనం చేశారు. అనంతరం పరస్పరం రంగులు చల్లుకుని వసంతోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం సహాయకమీషనర్ గంజిమల్లికార్జున ప్రసాద్, ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకులు విరుపాక్షిస్వామి, నియోజకవర్గ వీరశైవసమాజం బాధ్యులు పి.నాగన్నగౌడ్,పి.నిరంజన్‌గౌడ్, పాల్తూరు శంకర్, చంద్రమౌళీ, కార్యాలయ సిబ్బంది నారాయణస్వామి, గోపీ, మధు, వెంకటేష్, కరిబసి, రఘు, భక్తులు పాల్గొన్నారు.

మొలకలను గవిమఠం బావిలో నిమజ్జనం చేస్తున్న దృశ్యం